

ఏదైనా తనంతట తాను దరి చేరదు. ప్రయత్న పూర్వకంగా సాధిస్తేనే విజయం సొంతమవుతుంది.
- శ్రీరంగం శ్రీనివాసరావు


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 37 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 04-04-2021 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900




# దేవాలయాలపై దాడులు చేసినవాళ్లని పట్టుకోలేరు... తిరుపతిలో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు ?

* వైసీపీకి ఓటేస్తే విగ్రహాలు ధ్వంసం చేసినవారికి వత్తాసు పలికినట్లే... శ్రీ వేంకటేశ్వర స్వామికి ద్రోహం చేసినవాళ్లం అవుతాం

* మనం కట్టే పన్నులు వైసీపీ వాళ్ల సిమెంట్ కంపెనీలకు.... సారా అడ్డాలకు వెళ్లిపోతుంటే మౌనంగా ఉండలేను

* రేషన్ డోర్ డెలివరీ లేదుగానీ... చైనాకి ఎర్ర చందనాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారు

* దేశ సరిహద్దుల్లో చైనా మన సైనికుల్ని చంపుతుంటే... వైసీపీ పాలనలో ఎర్ర చందనం చైనాకు వెళ్లిపోతుంది

న్యూస్ (జనస్వరం) : 153 పైగా దేవాలయాలపై దాడులు జరిగితే ఏ ఒక్కరినైనా దోషులుగా పట్టుకోలేని ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని తిరుపతి ఉప ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని జనసేన అద్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రశ్నించారు. వైసీపీకి ఓటు వేస్తే దేవాలయాలు కూల్చిన వారికి వత్తాసు పలికినట్టవుతుందని, కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వర స్వామికి ద్రోహం చేసిన వాళ్లమవుతామని అన్నారు. తిరుపతి దశ, దిశ మారాలంటే జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి రత్నప్రభ గారిని గెలిపించాలని కోరారు. వైసీపీ అభ్యర్థిని గెలిపించినా ఆయన పార్లమెంటులో బలంగా మాట్లాడలేదని, అదే రత్నప్రభగారిని గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పార్లమెంటులో బలంగా గళం విప్పగలరని చెప్పారు.

తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికలో బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి రత్నప్రభ గారికి మద్దతుగా శనివారం సాయంత్రం శంకరంబాడి సర్కిల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు తిరుపతి ఎంపీగా ఉంటూ చనిపోయిన వైసీపీ నేత శ్రీ బల్లి దుర్గాప్రసాద్ గారికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగిస్తూ "ఒక రూపాయి సంపాదిస్తే అందులో 48 పైసలు టాక్స్ కింద పోతాయి. రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, బడులు బాగుండాలని, అన్నం పెట్టే రైతు సుభిక్షంగా ఉండాలని, కార్మికుల భవిష్యత్తు బాగుండాలని ట్యాక్సులు కడితే... ఆ ట్యాక్సులు వీళ్ల సిమెంటు ఫ్యాక్టరీలకు, సారా అడ్డాలకు వెళ్లిపోతుంటే చేతులు కట్టుకొని కూర్చొనే వ్యక్తిని కాదు. కష్టమో, నష్టమో పోరాటం చేస్తాను. అన్యాయం జరిగినప్పుడు నోరు ఎత్తకపోతే ఆ అన్యాయం మరింత పెట్రేగిపోతుంది. వైసీపీ గూండాల పార్టీ అని శ్రీ సునీల్ దేవధర్ గారు ఎందుకు అన్నారు అంటే... వీళ్లు మనందరి దగ్గర ట్యాక్సులు వసూలు చేసి వైసీపీ ఓటు బ్యాంకు అనుకున్నవాళ్లకు పంచిపెడుతున్నారు.

రాయలసీమ అంటే సరస్వతి నేల, అన్నమాచార్యుల వారు నడయాడిన గడ్డ. శ్రీ కృష్ణదేవరాయులు ఏలిన నేల ఇది. అలాంటి నేలను దుర్మార్గానికి, దోపిడికి మారుపేరుగా మార్చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ విన్నా పులివెందుల పంచాయతీ అంటున్నారు. పులివెందుల గొప్పతనం చాలా మందికి తెలియదు. 1892లోనే అక్కడ సరస్వతి నిలయం అనే గ్రంథాలయం ఉంది. కోస్తాంధ్రాలో 18 గ్రంథాలయాలు ఉంటే సీమలో 21 గ్రంథాలయాలు ఉండేవి. అలాంటి చదువుల సీమను ఫ్యాక్షనిజానికీ, గుండాయిజానికీ, రౌడీయిజానీకి మారుపేరుగా మార్చేశారు. ఇవన్నీ చూసి సగటు భారతీయుడిగా కడుపు మండింది. వైసీపీ నాయకులకు తిరుపతి నడిబొడ్డు నుంచి చెబుతున్నాను... ఇది నవతరం,. ఫ్యాక్షనిజానికి, గుండాయిజానికి భయపడే వ్యక్తి పవన్ కళ్యాణ్ కాదు. జనసైనికులు, బీజేపీ నాయకులు అంతకంటే భయపడరు. అన్యాయం జరిగితే ఎదురుతిరుగుతాం. రోడ్ల మీదకు వస్తాం. చొక్కాలు పట్టుకొని నిలదీస్తాం. ఇంత మంది యువత ఉన్నారు. సీమలో ఎక్కడికి వెళ్లినా వేల సంఖ్యలో బయటకు వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వచ్చేసరికి ఎందుకు భయపడుతున్నారు. మీలో ధైర్యం, ఆవేశం చచ్చిపోయాయా? ఎమ్మెల్యే బెదిరిస్తే భయపడిపోతారా? మీలో పౌరుషం, ఆత్మగౌరవం లేవా? భయపడితే చచ్చిపోతాం తప్ప ముందుకు వెళ్లలేం.

రాష్ట్రంలో శాంతిభద్రతల వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది. ప్రతి వైసీపీ ఎమ్మెల్యే గూండాలాగే మాట్లాడతారు. వీళ్ళు ఎమ్మెల్యేలా? గుండాలా? వీళ్ళ బెదిరింపులు చాలా ఎక్కువవుతున్నాయి. ముఖ్యమంత్రి బాబాయ్ శ్రీ వివేకానందారెడ్డి గారిని హత్య చేసి రెండేళ్లు అవుతున్నా ఇప్పటికి వరకు ఎవరు చంపారో పట్టుకోలేకపోయారు. దోషులు ఎవరో తెలిసే ప్రభుత్వం పట్టుకోవడం పట్టుకోవడం లేదని శ్రీ వివేకానందారెడ్డి కుమార్తె శ్రీమతి సునీత గారు ఢిల్లీలో వ్యాఖ్యానించారు. సొంత చిన్నాన్నను చంపిన క్రిమినల్స్ ను కాపాడే వ్యక్తులు రాజ్యాలు ఏలుతుంటే సామాన్యుడికి ఏం న్యాయం జరుగుతుంది. వైజాగ్ ఎయిర్ పోర్టులో కోడికత్తితో శ్రీ జగన్ రెడ్డి గారి మీద హత్యాయత్నం జరిగింది. ఆ రోజు గవర్నర్ దగ్గర నుంచి అందరూ ఖండించారు. ఆ రోజు దీని మూలాలు కనిపెట్టాలని వైసీపీ డిమాండ్ చేసింది. ఇవాళ ఆ పార్టీ చేతిలో పోలీసు వ్యవస్థ మొత్తం ఉంది. ఆ ఘటన జరిగి రెండేళ్లు అయినా ఎందుకు కోడికత్తితో పొడిచాడో కారణం తెలుసుకోలేకపోయారు. వైసీపీ చేసే తప్పులను వెనకేసుకొచ్చే వారు కూడా తప్పు చేసినట్లే.

శేషాచలం అడవుల్లో ఎర్రచందనం వృక్షాలను అడ్డగోలుగా కూల్చేస్తున్నారు. ఢిల్లీ నుంచి నిధులు అవసరం లేదు... ఎర్రచందనం దుంగలు అమ్మితే చాలు అమరావతి కట్టేయొచ్చు అని ఆనాడు చంద్రబాబు అన్నారు. 8 వేల టన్నులు అమ్మితే రూ.16 వందల కోట్లు రూపాయిలు వచ్చింది. వైసీపీ వాళ్లు కూడా ఇప్పుడు ఎర్రచందనం వేలం వేస్తాం, రూ.120 కోట్లు వస్తాయి అని చెబుతున్నారు. వేలకు వేలు ఎర్రచందనం చెట్లు కూల్చేస్తున్నారు. స్మగ్లర్లు అడవులను తగలబెట్టేస్తున్నారు. ఒకప్పుడు చిన్న చిన్న దుంగలు పట్టుకెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా లారీల్లోనే పట్టుకుపోతున్నారు. వీళ్లను ఆపేవాడు లేడు. వైసీపీ పాలనలో రేషన్ హోమ్ డెలివరీ అవుతుందో లేదో నాకు తెలియదు గానీ ఎర్రచందనం మాత్రం చైనాలో డోర్ డెలివరీ అవుతుంది. ఒకవైపు మన దేశ సరిహద్దుల్లో, గాల్వాన్ లోయలో చైనా వాళ్లు మన సైనికులు చంపుతుంటే... ( మిగతా 3 లో )


గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## సంపాదకీయం

# కరోనా కలకలం నుండి రక్షించుకునే మార్గాలు? తెలుసుకుందాం...



భూమి మీద ఉన్న చాలా వైరస్‌లలానే కరోనా వైరస్ జంతువులకు మరియు మనుషులకు హాని కలిగిస్తుంది. ఈ కరోనా వైరస్‌లు సాధారణ జలుబు మొదలుకొని ప్రాణాంతకమైన మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ (MERS) మరియు సెవర్ అక్యూట్ రెస్పిరేటరీ సిండ్రోమ్ (SARS) వంటి వ్యాధులను మానవులకు కలిగిస్తాయి. అయితే ఈమధ్యనే కనిపెట్టబడిన కొత్త కరోనా వైరస్ కోవిడ్-19 వ్యాధిని కలిగిస్తుంది. కోవిడ్-19, ఇటీవల కనుగొన్న కరోనా వైరస్ ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి. డిసెంబర్, 2019 లో చైనాలోని వుహాన్‌లో బయటపడినప్పుడే ఈ వైరస్ మరియు వ్యాధి గురించి అందరికీ తెలిసింది.

**కోవిడ్-19 యొక్క లక్షణాలు ఏ విధంగా ఉంటాయి? :**

కోవిడ్-19 యొక్క సాధారణ లక్షణాలు జ్వరం, అలసట మరియు పొడిదగ్గు. కొంతమందిలో శరీర నొప్పులు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి మరియు డయేరియా వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలు క్రమక్రమంగా కనిపిస్తాయి. కొంతమందిలో ఈ వైరస్ ఉన్నప్పటికీ పై లక్షణాలేవి కనిపించవు మరియు సాధారణంగానే కనపడతారు. రోధ నిరోధక శక్తి బాగా ఉన్న శరీరాల్లో ఇది అంత తొందరగా ప్రభావం చూపలేదు. చాలా మంది (80% కు పైగా) ఎటువంటి ప్రత్యేక వైద్యాన్ని తీసుకోకుండానే ఈ వ్యాధినుండి బయటపడతారు. ఒక అంచనా ప్రకారం కోవిడ్-19 సోకిన ప్రతి ఆరుగురిలో ఒకరు మాత్రమే తీవ్రమైన అనారోగ్యానికి గురవుతారు మరియు ఊపిరి తీసుకోవడం కష్టంగా మారుతుంది. వృద్ధులు మరియు హై బీపీ,గుండె సమస్యలు, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడేవారు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారు. జ్వరం, దగ్గు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడేవారు తక్షణమే డాక్టర్ ను సంప్రదించడం శ్రేయస్కారం.

**కోవిడ్-19 అనే వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది?**

కోవిడ్-19 అనేది అంటువ్యాధి. కోవిడ్-19 తో బాధపడుతున్న వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వచ్చే తుంపర్లు ద్వారా ఈ వ్యాధి ఎక్కువ శాతం వ్యాప్తి చెందుతుంది. ఈ తుంపర్లు ఏవైనా వస్తువులపై లేదా ఆ మనిషి చుట్టూ మాత్రమే ఉంటాయి. ఇతరులు ఈ వస్తువులను లేదా ఆ మనిషి దగ్గరికి వచ్చి తాకిన తరువాత వాళ్ళ కళ్ళు, ముక్కు లేదా నోటిని తాకడం ద్వారా వాళ్ళల్లో కూడా ఈ వైరస్ ప్రవేశిస్తుంది. కోవిడ్-19 వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినపుడు వచ్చే తుంపర్లను వేరే వ్యక్తి పీల్చినపుడు కూడా ఈ వైరస్ తనలో ప్రవేశిస్తుంది. ఈ కారణం చేతనే అనారోగ్యంగా ఉన్న వ్యక్తి నుండి కనీసం 1 మీటర్ (3 అడుగులు) కు పైగా దూరంలో ఉండేల జాగ్రత్త తీసుకోవడం మంచిది.

**కోవిడ్-19 వ్యాధి సోకిన వ్యక్తుల మలం ద్వారా ఈ వైరస్ వ్యాప్తి చెందుతుందా?**

కోవిడ్-19 తో బాధపడుతున్న వ్యక్తుల మలం ద్వారా ఈ వైరస్ వ్యాప్తి చెందడానికి ఉన్న అవకాశాలు చాలా తక్కువ. ప్రస్తుత ప్రాథమిక పరిశోధనలు మలంలో ఈ వైరస్ ఉండవచ్చునని సూచిస్తున్నప్పటికీ, దీని ద్వారా వ్యాప్తి చెందే అవకాశాలు తక్కువనే ధృవీకరిస్తున్నాయి. ఏమైనప్పటికీ, బాత్రూం ఉపయోగించిన తరువాత మరియు తినే ముందు చేతులను శుభ్రంగా ఒకటికి రెండు సార్లు కడుక్కోవడం మంచిది.

కోవిడ్-19 నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి మరియు వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఏమి చెయ్యాలి?

**కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ వైరస్ సోకకుండా మరియు కోవిడ్-19 వ్యాప్తి చెందకుండా చెయ్యవచ్చు:**

1. మార్కెట్లలో దొరికే ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్ లేదా సబ్బు మరియు నీటిని ఉపయోగించి తరచుగా చేతులను కడుక్కోవాలి. ఎందుకంటే, ఇలా చెయ్యడం ద్వారా మన చేతులపై ఉన్న వైరస్‌లు చనిపోతాయి.

2. ఎవరైనా దగ్గుతున్నా లేదంటే తుమ్ముతున్న వారి నుండి కనీసం 1 మీటర్ (3 అడుగుల) దూరంలో ఉండేల చూసుకోవాలి. ఎందుకంటే, ఎవరైనా దగ్గినప్పుడు లేదంటే తుమ్మినప్పుడు వారు ఈ వైరస్ ఉన్న తుంపర్లను వెదజల్లుతారు. అప్పుడు మనం దగ్గరగా ఉంటే, ఆ తుంపర్లను పీల్చడం ద్వారా ఈ వైరస్ మనలో ప్రవేశిస్తుంది.

3. చేతులతో మన కళ్ళను, ముక్కును మరియు నోటిని తాకొద్దు. ఎందుకంటే, చేతులతో చాలా వస్తువులను తాకడం ద్వారా వైరస్ మన చేతులపై ఉంటుంది. అలా కలుషితమైన చేతులతో ముక్కును, కళ్ళను లేదా నోటిని తాకడం ద్వారా ఈ వైరస్ మనలోకి ప్రవేశించే అవకాశం ఎక్కువ.

4. మనం మరియు మన చుట్టూ ఉన్నవారు పరిశుభ్రత పాటించేటట్లు చూసుకోవాదం మంచిది. దీనర్థం, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు మోచేతిని లేదా టిష్యూ పేపర్‌ను అడ్డుపెట్టుకోవడం. తరువాత టిష్యూ పేపర్‌ను మడిచి వీలున్న చెత్తబుట్టలో వెయ్యడం. ఎందుకంటే తుంపర్లు, వైరస్‌ను వ్యాప్తి చేస్తాయి. ఇలాంటి పరిశుభ్రమైన అలవాట్లను పాటించడం ద్వారా జలుబు, ఫ్లూ మరియు కోవిడ్-19 వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చు.

5. మన ఆరోగ్యం బాగోలేకపోతే ఇంటిలోనే ఉండేలా చూసుకోండి. మనకు జ్వరం, దగ్గు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే కాల్ చేసి డాక్టర్‌ను వెంటనే సంప్రదించడం మంచిది. హెల్త్ అథారిటీ చెప్పిన సూచనలు పాటించాలి. ఎందుకంటే, జాతీయ మరియు స్థానిక అథారిటీల వద్ద మనమున్న ప్రాంతానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుంది. ముందుగా కాల్ చెయ్యడం వలన హెల్త్ కేర్ ప్రొవైడర్ మనల్ని వెంటనే సంబంధిత ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్తారు. దీని వలన వైరస్ మరియు ఇతర ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందకుండా ఉంటాయి.

6. మన ఇంటిలో కానీ బంధువుల ఇళ్ళల్లో కానీ వృద్ధులు లేదా మధుమేహం, గుండె లేదా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతుంటే చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే, వీరికి కోవిడ్-19 వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ.

**మనకు కోవిడ్ -19 సోకే అవకాశాలు ఎంత మాత్రం ఉంటాయి?**

కోవిడ్-19 వచ్చే ప్రమాద అవకాశాలు మనముండే ప్రదేశం బట్టి ఉంటాయి. మరీ ముఖ్యంగా, మనముండే ప్రదేశంలో కోవిడ్-19 వ్యాప్తి చెందుతుందా లేదా అనే అంశంపై ఆధారపడి ఉంటుంది. చాలా ప్రదేశాలలో ఉన్న ఎక్కువ మంది ప్రజలకు కోవిడ్-19 సోకే అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. అయితే, ప్రపంచంలోని (నగరాలు మరియు ప్రాంతాలు) కొన్ని ప్రదేశాలలో ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువ అవుతోంది. ఈ ప్రదేశాలలో నివసించేవారు మరియు చూడడానికి వచ్చే వారు కోవిడ్-19 బారిన పడే అవకాశాలు చాలా ఎక్కువ. కొత్త కోవిడ్-19 కేసు బయటపడినప్పుడల్లా ప్రభుత్వాలు మరియు హెల్త్ అథారిటీస్ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. యాత్రలు, ప్రయాణాలు లేదంటే ఎక్కువ మంది కలిసినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమైన పని. కోవిడ్-19 వ్యాప్తి చెందకుండా సహాయపడడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవచ్చు. దురదృష్టవశాత్తు, ఈ వైరస్ త్వరగా వ్యాప్తి చెందుతుంది. మనముండే ప్రదేశం గురించి మరియు వెళ్లాలనుకునే ప్రదేశం గురించి తెలుసుకొని జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.

**మనం కోవిడ్-19 గురించి కంగారుపడాలా?**

చిన్న పిల్లలు మరియు యుక్త వయస్సులో ఉన్నవారిలో కోవిడ్-19 లక్షణాలు సాధారణం గానే ఉంటాయి. ఏమైనప్పటికీ, ప్రస్తుతం ప్రతి ఐదుగురిలో ఒకరికి తీవ్ర అనారోగ్యం ఉంటుంది, వారు వెంటనే హాస్పిటల్‌లో చేరాలి. అందుకే కోవిడ్-19 మనల్ని మరియు మనకు కావాల్సిన వారిని ఎంత మేరకు అనారోగ్యానికి గురిచేస్తుందనే సందేహాలు మనకు ఉంటాయి. మనల్ని, మనకు కావాల్సిన వారిని మరియు మన చుట్టూ ఉండేవారిని మనం రక్షించుకోవచ్చు. ముందుగా చెయ్యాల్సినది, తరచుగా చేతులు కడుక్కోవడం, అన్నివేళల మాస్క్ ధరించి ఉండటం మరియు పరిశుభ్రముగా ఉండేలా చూసుకోవడం. రెండవది, ప్రయాణాలలో మరియు ఎక్కువ మందిని కలిసే చోట స్థానిక హెల్త్ అథారిటీస్ జారీ చేసిన సూచనలను పాటిస్తు జాగరూకతతో వ్యవహరించడం.

**ముఖానికి మాస్క్ ఎలా ధరించాలి, వాడిన తరువాత దానిని ఎలా పారేయాలి?**

1. మాస్క్ ని ముట్టుకునే ముందు ప్రతి ఒక్కరూ ఆల్కహాల్ బేస్డ్ హ్యాండ్ రబ్, సబ్బుతో గానీ చేతులని శుభ్రం చేసుకోవాలి.

2. మాస్క్ వాడే ముందు దానికి రంధ్రాలు కానీ, చిరుగుళ్లు ఉన్నాయో లేదో చూడాలి.

3. మాస్క్ ఎటువైపు సరిగ్గా ఉందో చూసి వాడాలి. మెటల్ స్ట్రిప్ ఎటువైపు ఉంటుందో అదే పై భాగం అన్నట్లు గుర్తించాలి.

4. మాస్క్ వాడిన తర్వాత దానిని ఎలాస్టిక్ లూప్స్, అంటే మనం చెవులకి తగిలించే దారాలతో మెల్లిగా తీయాలి, అంతే కానీ, మధ్యభాగంలో పట్టుకోకూడదు. అలా తీసి పారేయాలి.

5. తీసేసిన మాస్క్ ని వెంటనే చెత్తకుండీలో పారవేయాలి. ఒకసారి వాడిన మాస్క్ ఇంకోసారి వాడే ముందు శుభ్రంగా ఉతికి వాడాలి. ఎప్పుడు ఒకటికి రెండు మాస్క్ లు ఉంచుకోవడం మంచిది. ఒకరు వాడిన మాస్క్ ఇంకొకరు వాడకూడదు. అది ఇంట్లో వారైనప్పటికి కూడా వాడకూడదు.

ప్రస్తుత ఆరోగ్య ప్రతినిధుల ప్రకారం కోవిడ్-19 లక్షణాలు తెలుసుకోవడానికి అత్యల్పంగా 1 రోజు నుంచి గరిష్టంగా 14 రోజుల సమయం పడుతుంది.

**కోవిడ్-19 పరీక్ష ఎలా చెయ్యబడుతుంది?**

కరోనా వైరస్ పరీక్ష కోసం రక్త నమూనాలను తీసుకోరు. కరోనా వైరస్ పరీక్షలో భాగంగా ముందుగా మన గొంతు మరియు నాసికలను పరీక్షిస్తారు. మన సాంపిల్స్ ను తీసుకొని నోడల్ హాస్పిటల్స్ కు పంపిస్తారు. అలానే మన శారీరక ఆరోగ్యాన్ని పరీక్షించి హాస్పిటల్‌లో చేరవలసిన అవసరం గురించి చెప్తారు. లేదంటే, మనల్ని ఇంటిలోనే ఐసోలేట్ (నిర్బంధం) లో ఉండమని చెప్తారు. టెస్ట్ లో పాజిటివ్ వస్తే, మనం కనీసం 14 రోజులు, లేదంటే పూర్తిగా తగ్గేంతవరకు క్వారంటైన్‌లో ఉండటం శ్రేయస్కరం. ప్రస్తుతం కోవిడ్-19 ను పరీక్షించే సమయం మునుపటితో పోలిస్తే చాలా తగ్గింది.

కొన్నిపాటి రవి
ట్విటర్ ఐడి : @kPR_India
( మిగతా జనస్వరం వెబ్సైట్ లో చదవండి )

/janaswaramNEWS 9642067900

## దేవాలయాలపై దాడులు చేసినవాళ్లని పట్టుకోలేరు... తిరుపతిలో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు

( మొదటి పేజీ తరువాయి )

వీళ్లు మాత్రం చైనావాళ్ళకి ఎర్రచందనం ఎగుమతి చేస్తున్నారు. ఇది వీళ్ల దేశభక్తి. సిగ్గుండాలి. వృక్షో రక్షతి రక్షితః అంటారు. వైసీపీ వాళ్లు చెట్లను కూల్చేస్తున్నారు. మీరు కూల్చే ప్రతి చెట్టు మీ పతనానికి మెట్టు అవుతుంది గుర్తు పెట్టుకోండి.

పవన్ కళ్యాణ్ మళ్లీ సినిమాల్లోకి వెళ్లిపోయాడు అని వైసీపీ వాళ్లు విమర్శిస్తున్నారు. మీలాగా నాకు డబ్బులు తెచ్చే సిమెంటు ఫ్యాక్టరీలుగానీ, పేకాట క్లబులుగానీ లేవు. ముఖ్యమంత్రి జీతం రూ.లక్షన్నర వరకు ఉంటుంది. ఓటుకు మాత్రం రెండు వేలు ఇచ్చి కొంటున్నారు. వీళ్లకు అంత డబ్బు ఎక్కడ నుంచి వస్తున్నాయి. ఒక ఎన్నికకు 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఖర్చు పెడుతుంది ఎవడబ్బ సొమ్ము? ఈ మధ్య మద్రాసు హైకోర్టు ఖజానా ఖాళీ చేస్తున్న రాజకీయ నాయకులకు చీవాట్లు పెట్టింది. వాళ్లకు 20 ప్రశ్నలను సంధించింది. నన్ను కూడా సినిమాలు మానేసి మీలాగా అడ్డదారులు తొక్కమంటారా? నేను రాగిసంగటి తిని బతుకుతాను తప్ప అడ్డదారులు తొక్కను. పస్తులు పడుకుంటాను తప్ప అన్యాయం మాత్రం చేయను. ఏ వర్గాలైతే అధికారానికి దూరంగా ఉన్నాయో వాళ్లకు గొంతునవ్వాలని రాజకీయాల్లోకి వచ్చాను. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన సంచార జాతులు, మైనార్టీ వర్గాలు, అగ్రకులాల్లో పేదలు ఇలా అందరికి అండగా ఉండాలని పార్టీ పెట్టాను. కోట్లు ఇస్తానన్నా యాడ్స్ చేయలేదు. ఎందుకంటే నేను ప్రజలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటాను తప్ప వాణిజ్య కంపెనీలకు కాదు. నాకు జ్ఞానంలేక కోట్లు వదులుకోలేదు. జ్ఞానంతోనే కోట్లు వదులుకున్నాను. నేను అంబాసిడర్ గా నిలబడితే దేశం, సమాజం కోసం నిలబడతాను తప్ప బ్రాండ్స్ కోసం కాదు. ఇంత అవినీతిమయమైన రాజకీయాల్లోకి నువ్వు వచ్చి ఏం సాధిస్తావు అని అడుగుతున్నారు. నేను ఏం సాధించకపోయినా పర్వాలేదు. కానీ భావితరాలకు పవన్ కళ్యాణ్ అనే వాడు ఒకడు వచ్చి తన వంతు ప్రయత్నం చేశాడు అనిపించుకుంటే నా జీవితం ధన్యమయినట్లే. మనిషి బతకడానికి ఎన్నికోట్లు కావాలి. ఎన్ని ఎకరాలు కావాలి. ఎవడికైనా చివరకు మిగిలేది 6 అడుగుల నేల మాత్రమే.

భారతీయ జనతా పార్టీ అంటే ముస్లిం వ్యతిరేక పార్టీ అంటారు. హిందూ దేశం అంటే అన్ని మతాలను కలుపువెళ్లే భావజాలం. తిరుపతి సీటును జనసేన వదులుకోవడానికి ముఖ్యమైన కారణం ఉంది. ఇక్కడ నుంచి 1999లో బీజేపీ గెలిచింది. క్రిస్టియన్స్ కు వాటికన్ సిటీ ఎలాగో, ముస్లీంలకు మక్కా ఎలాగో... హిందువులకు తిరుపతి అలాగా. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే జాతీయ నాయకత్వానికి అప్పగిస్తే మంచిదని భావించి బీజేపీకి సీటు ఇచ్చాం. బీజేపీకి మన వంతుగా కొద్దిగా తోడ్పాటు అందిస్తే ఈ ప్రాంత దశ, దిశను మారుస్తుంది. ఒక చిన్న దుకాణంలో పనిచేసే వ్యక్తి ఈ రోజు దేశ ప్రధాని అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించినప్పుడు ఇదే తిరుపతిలో ఏడేళ్ల క్రితం జాతీయ నాయకత్వం మారాలని మనందరం సంకల్పించాం. ఫలితంగా ప్రధానిగా శ్రీ నరేంద్ర మోదీ గారు వచ్చారు. ఇప్పుడు ఈ ప్రాంతం నుంచే మరోసారి సంకల్పం చేద్దాం ఆంధ్రప్రదేశ్ దశ, దిశా మారాలని కోరుకుందాం. వేలకోట్లతో ఓట్లు కొనే రాజకీయం పోవాలి. స్వచ్ఛమైన రాజకీయం రావాలని కోరుకుందాం.

శ్రీమతి రత్నప్రభ గారు 40 సంవత్సరాలు ఐఏఎస్ అధికారిణిగా పనిచేశారు. చీఫ్ సెక్రటరీగా పదవీ విరమణ చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో ఇప్పటికీ ఆమెను గుండెల్లో పెట్టుకుంటారు. ఐటి సెక్టార్ లో ఇవాళ మనం హైదరాబాద్ నగరంలోనే కాదు మన రాష్ట్రంలో కూడా ఐటీ సంస్థలు వచ్చాయి అంటే దానికి రోడ్ మ్యాప్ వేసింది శ్రీమతి రత్నప్రభ గారే. ఇవాళ తిరుపతి లోక్ సభకు పోటీ పడుతున్న అందరిలో ఎవరికి అర్హత ఉందో మనం ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఎవరికి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందో నిర్ణయించుకోవాలి. బీజేపీ, జనసేన పార్టీ బలపరిచిన రత్నప్రభ గారిని గెలిపిస్తే ఆమె ఈ ప్రాంత సమస్యలపై బలంగా మాట్లాడగలుగుతారు. కేంద్ర పెద్దలను ఒప్పించి నిధులు తెప్పించగలుగుతారు. అదే వైసీపీ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే... ఆయన పార్లమెంటులో మాట్లాడటానికి గొంతు ఉండదు.



రాష్ట్రానికి 151 మంది ఎమ్మెల్యేలు, 22 ఎంపీలు ఉండి ఏం చేశారు. ఆరు నెలలు కర్రసాము చేసుకొని మూలన ఉన్న ముసలమ్మను కొట్టినట్లు.. మా జనసైనికుల మీద కేసులు పెట్టడం, ఓట్లు వేయకపోతే రేషన్ కార్డులు తీసేస్తాం.. నామినేషన్ విత్ డ్రా చేసుకోకపోతే స్మగ్లింగ్ కేసులు పెడతాం అని బెదిరింపులకు పాల్పడడం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. వైసీపీ నాయకులకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే సామాన్యుల మీద కాదు మీ ప్రతాపం నా మీద చూపించండి. మీరు ఎలాంటి గొడవలు పెట్టుకున్నా నేను సిద్ధం. అధికారం బదలాయింపు జరగాలి అని ఆశించాను తప్ప ముఖ్యమంత్రి స్థానం కోసం ఏనాడు ఆలోచించలేదు. జనసైనికులు వారి గుండెల్లో ఇచ్చిన స్థానం కంటే ముఖ్యమంత్రి స్థానం ఎక్కువ కాదు. మీకు సేవ చేయడానికి ముఖ్యమంత్రి పదవీ వస్తే అందరి కంటే ఎక్కువ సేవ చేస్తాను. అంతే తప్ప పదవి కోసం అర్రులు చాచను. పదవి వచ్చినా రాకపోయినా నా తుది శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తాను.

పంచాయతీ ఎన్నికల్లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుడి భార్య మైసూరవారి పల్లె నుంచి సర్పంచ్ గా గెలుపొందారు. ఆమెపై దాడులు, బెదిరింపులు. అతంటితో అగకుండా రైల్వే కోడూరులో ముస్లీంలకు అవసరమయిన ఈద్గా, శ్మశాన వాటిక స్థలాన్ని మైసూరివారిపల్లిలో కేటాయించారు. రైల్వేకోడూరులో ప్రభుత్వ స్థలం అంత పెట్టుకొని, మైసూరివారిపల్లెలో 17 ఎకరాలు కేటాయించడం ఏంటి? ముస్లీంలకు, స్థానికులకు గొడవలుపెట్టడానికి కాకపోతే. సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలన్న లక్ష్యంతో వైసీపీ నాయకులు పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే మిమ్మల్ని రోడ్ల మీదకు తీసుకొచ్చే పరిస్థితి వస్తుంది గుర్తుపెట్టుకోండి. రాయలసీమలో వెనుకబాటుతనం లేదు. వెనుకబాటు తనం ఉంటే కొద్ది మంది దగ్గర వేలకోట్లు ఎలా వచ్చాయి. సమాజంలో మార్పు రావాలంటే ఉప ఎన్నికల్లో ధైర్యంగా ఓటు వేయాలి. దేశకోసం ప్రాణ త్యాగాలు చేసిన నాయకులను స్మరించుకొని వాళ్ల వర్ధంతి, జయంతులకు పూలమాలలు, పాలాభిషేకాలు చేయడం కాదు. ఓపికగా క్యూలో నిలబడి కచ్చితంగా ఓటు వేయాలి. సమాజం మీద మీకు ప్రేమ, బాధ్యత లేదా? హక్కుల గురించి మాట్లాడే వారు బాధ్యత గురించి కూడా తెలుసుకోవాలి. డబ్బుల కోసం ఓట్లు వేయకండి. డబ్బులు తీసుకుంటే నైతిక హక్కు కోల్పోతాం. రెండు వేలకోసం బిడ్డల భవిష్యత్తును అమ్ముకోకండి. డాక్టర్ అంబేద్కర్ గారే నాకు స్ఫూర్తి. ఆయన ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల కోసం నిలబడ్డారు.

వైసీపీ నాయకులు ఓట్లు అడగటానికి వస్తే ఎందుకు ఓట్లు వేయాలని అడగండి. 150పైగా దేవతా విగ్రహాలను అపవిత్రం చేసినందుకా? లేకపోతే పూజించే విగ్రహాలకు అసుద్ధం పూసినందుకా? రామా అంటే దేశం మొత్తం కదులుతుంది. అలాంటి రాముడి శిరచ్ఛేదనం చేసిన దోషులను ఇప్పటి వరకు పట్టుకోలేకపోయారు. రథం దహనం చేసిన వారిని కనిపెట్టలేకపోయారు. ఆంజనేయ విగ్రహం చేతులు విరగొడితే ఆయన ఏమైనా అడిగాడా అని మాట్లాడతారు. దుర్గమ్మవారి రథంలోని వెండి సింహాలు పోతే వాటితో మేడలు, మిద్దులు కట్టుకుంటార అంటూ ప్రశ్నించారు. హిందుమతం కాకపోయి ఉంటే మీరు అలా మాట్లాడేవారా? కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం బంటుపల్లి గ్రామంలో శ్రీ చాంద్ బాషా అనే ముస్లిం 400 ఆవులతో గోశాల నడుపుతున్నారు. గోమూత్రం, పేడతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాడు. అది నా దేశం గొప్పతనం. రాముడి శిరస్సు ఖండించినా రామతీర్థానికి వెళ్లకపోవడానికి కారణం బాధ లేక కాదు. ఆవేదన లేక కాదు. అలాంటి పరిస్థితుల్లో రోడ్ల మీదకు వెళ్తే నావల్ల అమాయకులు ఎక్కడ బలవుతారో అన్న ఆలోచనతోనే వెళ్లలేదు. విగ్రహాలు కూల్చిన దోషులు పది మందే ఉంటారు. దాని వల్ల ఏ మతం వారు అయినా సరే అమాయకులు బలవకూడదు. నేరస్తుల్ని పట్టుకోవడంలో, అందుకు టెక్నాలజీ వాడుకోవడంలో రాష్ట్ర పోలీసులకు అవార్డులు, సర్టిఫికెట్లు వస్తాయి. అయితే ఆలయాలపై దాడులు చేసినవారిని మాత్రం పట్టుకోలేరు.

తిరుమలలో బలిజ కులస్తులను వైసీపీ నాయకులు చాలా హింసిస్తూ ఉన్నారని తెలిసింది. బలిజలవి చిన్న బతుకులు, వారి దగ్గర సిమెంటు ఫ్యాక్టరీలు లేవు. ఫోటో షాపులు పెట్టుకొనో, ట్యాక్సీలు నడుపుకోనో బతుకుతారు. సామాన్య వ్యక్తులు. వారిని మీరు బెదిరించడం. బీజేపీ-జనసేన కూటమికి ఓటేస్తే ట్యాక్సీ డ్రైవర్ల మీద ఎర్రచందనం కేసులు పెడతాం. లైసెన్సులు రద్దు చేస్తాం అంటూ రకరకాలుగా బెదిరిస్తున్నారు. రేషన్ కార్డులు, పథకాలు రద్దు చేస్తామంటే భయపడతారనుకున్నారా? మీరు బెదిరించేకొద్దీ బలిజలు బలపడతారు. భయపడరు. బలిజలే కాదు బోయలు, యాదవులు, మాల, మాదిగలు గానీ వెనుకబడిన సంచార జాతులుగానీ, మైనారిటీలుగానీ ఎవరైనా మీరు బెదిరించే కొద్ది బలపడతాం.. భయపడం. మీరు బలిజల్ని హింసించడం మానండి. బలిజల్ని భయపెట్టడం మానండి. నాకు అన్ని కులాలు మతాలు సమానం. ప్రత్యేకించి బలిజల్ని టార్గెట్ చేశారని చెబుతున్నారు. నేను మీకు మాటిస్తున్నాను. అన్ని కులాలతోపాటు బలిజలకు మేము అండగా ఉంటాం. అన్ని కులాల మాదిరి మేము మీకు నిలబడతాం. తిరుమలలో కొబ్బరికాయలు అమ్ముకునే వారిని, తినుబండారాలు అమ్ముకునే వారినా మీరు బెదిరించేది శ్రీ జగన్ రెడ్డి గారు. ఏ కులంవారయినా సరే తిరగబడడం నేర్చుకోకపోతే బానిసలుగానే బతకాల్సి వస్తుంది. బానిసలుగా బతకాలనుకుంటున్నారా, స్వేచ్ఛావాయువులతో బతకాలనుకుంటున్నారో మీరే నిర్ణయించుకోండి. ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమిభారతిని అన్న సూక్తిని గుర్తు చేసుకుంటూ.. వైసీపీ కోటలు బద్దలయ్యేలా, ఎర్రచందనం వృక్షాలను చైనాకు అమ్మడు పెట్టేసిన వైసీపీకి గుండెలు పిక్కటిల్లేలా ఒక్క సారి భారత మాతకి జేజేలు పలుకుదామని" అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, జనసైనికులు, బీజేపీ కార్యకర్తలు భారీగా పాల్గొని సభను విజయవంతం చేశారు.

## ముఖ్యమంత్రి ఒక్క మాట మీదైనా నిలబడ్డారా? - శ్రీ నాదెండ్ల మనోహర్ గారు...



న్యూస్ ( జనస్వరం ) : స్థానిక సంస్థల ఎన్నికలను నిజాయతీగా నిర్వహించలేక పారిపోతున్న వైసీపీ నేతలు ఇతరుల గురించి మాట్లాడటమా? అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ప్రశ్నించారు. అధికార పార్టీకి దమ్ముంటే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు తిరిగి నోటిఫికేషన్ ఇవాలి... కొత్తగా నామినేషన్లు వేసుకునే అవకాశం కల్పించాలన్నారు. తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సభలో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తాజాగా నోటిఫికేషన్ ఇస్తే జనసేన-బీజేపీ కూటమి తరఫున ఎన్ని అభ్యర్థులను పోటీకి నిలబెడతామో, ఎలా గెలుస్తామో చూపెడతాం. 14 నెలల క్రితం జరిగిన నామినేషన్ ప్రక్రియను దొడ్డిదారిన నోటిఫికేషన్ ఇచ్చి మూడు రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు కోర్టులో న్యాయపోరాటానికి దిగాం. అక్కడ అయినా న్యాయం జరుగుతుందని ప్రయత్నం చేస్తున్నాం. రేపు ఉదయం 10 గంటలకు ధర్మాసనం మనకు అనుకూల తీర్పు ఇస్తుందని ఆకాంక్షిస్తున్నాం. అయితే జనసేన నాయకులు, కార్యకర్తలు ఎటువంటి ఎన్నిక వచ్చినా సిద్ధంగా ఉండాలి. బాధ్యతగా వ్యవహరించాలి.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు మన ప్రాంత భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంతో కచ్చితంగా రాష్ట్రానికి మేలు జరుగుతుంది. ఆ పార్టీ అగ్రనాయత్వంతో మాట్లాడినప్పుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆ నమ్మకం కలిగింది. అందుకే బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. మన ప్రాంతానికి మేలు జరగాలి, పెట్టుబడులు రావాలి. ఇప్పటికే ఎంతో మంది యువత ఉపాధి కోల్పోయారు. వారందరికీ ఉపాధి రావాలి. ప్రస్తుత పాలకులు మాటలు చెప్పి మోసం చేస్తున్నారు. ముఖ్యమంత్రి అసలు ఏ మాట మీద నిలబడ్డారు. ఉద్యోగాలు ఇవ్వలేదు, ఇంటింటికీ రేషన్ ఇవ్వలేదు. చేస్తున్న ప్రతి కార్యక్రమం ఒక కుటుంబానికి లబ్ది చేకూరే విధంగా చేపడుతున్నారు. రోజుకు రూ. 500 కోట్లు అప్పు తెచ్చి ఖజానాని డొల్ల చేశారు. మద్యం అమ్ముకున్నారు. ఇసుక అమ్ముకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉన్న బిల్డింగులు కూడా అమ్ముకుంటారు. ఇటువంటి ముఖ్యమంత్రి మనకి అవసరమా? మార్పు రావాలి. మార్పు రావాలి అంటే మీలో ఆ బాధ్యత పెరగాలి. ప్రతి ఒక్కరు పార్టీ కోసం నిలబడి పని చేయాలి. ఓటు వేయాలి. వేయించాలి. ఈ ప్రాంతంలో మన బలిజ సోదరులపై కేసులు పెట్టి వేధిస్తున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి దగ్గరకు ఆ సమాచారం వచ్చింది. కావాలనే కేసులు పెట్టి వేధిస్తున్నారు. అధికార పక్షం వేధింపులకు లోనవుతున్న సోదరులందరికీ నూటికి నూరు శాతం అండగా నిలబడతాం. మొన్నటికి మొన్న మైసూరివారిపల్లి ప్రజలు మహిళా సర్పంచ్ ఎన్నుకుంటే ఇప్పుడు అక్కడి ఎంపీటీసీ అభ్యర్థి మీద కావాలని అట్రాసిటీ కేసు పెట్టారు. మన నాయకులంతా బలంగా నిలబడ్డారు. అవసరం అయితే జైలుకి వెళ్తాంగానీ ఎంపీటీసీ నామినేషన్ ఉపసంహరించుకోబోమన్నారు. అటువంటి నాయకులు, జనసైనికులు మన పార్టీలో ఉన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో అయినా మీకు అండగా నిలబడడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉన్నారు. పైన మోడీ గారు ఉన్నారు. మోడీ గారి నాయకత్వంలో కచ్చితంగా మన రాష్ట్రానికి మేలు జరుగుతుంది. అన్ని విధాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా కృషి చేస్తాం. శ్రీమతి రత్నప్రభ గారి లాంటి ఎంపీ మనకి అవసరం. ఆమె విజయం కోసం ఈ పది రోజులు శ్రమించి కష్టపడండి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అవ్వాలి అంటే మీరంతా బాధ్యతగా పని చేయాలి" అన్నారు.

ఈ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది గూండాగిరి ప్రభుత్వమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు ధ్వజమెత్తారు. ఈ రౌడీ రాజ్యానికి, అవినీతి రాజ్యానికి చరమగీతం పాడాలి. లాండ్, శాండ్, లిక్కర్ మాఫియాలను తరిమి కొట్టాలి. ఇదంతా దేశభక్తిని పుణికిపుచ్చుకున్న బీజేపీ, జనసేన కార్యకర్తలతోనే సాధ్యమవుతుంది. అక్రమాలకు మారుపేరుగా మారిన వాలంటరీ వ్యవస్థను దీటుగా ఎదుర్కొనేలా కార్యకర్తలను తీర్చిదిద్దుతాం. ఇలా రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగే క్రమానికి తిరుపతి ఎన్నిక ద్వారానే శ్రీకారం చుడతాం. పరిషత్ ఎన్నికలను బహిష్కరిస్తామంటున్న పార్టీలు మరి తిరుపతిలో ఎందుకు పోటీ చేస్తున్నాయో చెప్పాలని శ్రీ సోము వీర్రాజు గారు నిలదీశారు. ఉప్పెనలా తరలివచ్చిన జనసైనికులకు, బీజేపీ కార్యకర్తలకు, శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. బెయిల్ మీద బయట తిరిగే వారికి జైలు భయం ఉండాలని బీజేపీ ఆంధ్ర ప్రదేశ్ కో-ఇన్చార్జి శ్రీ సునీల్ దేవధర్ గారు చురక అంటించారు. వకీల్ సాబ్ సినిమా 9న రిలీజ్ అవుతోంది....ఆ రోజే శ్రీమతి రత్నప్రభ గారి విజయం డిక్లేర్ అవుతుంది. వైసీపీ గూండాగిరిపై గబ్బర్ సింగ్ యుద్ధం చేస్తారు. తిరుపతి ఎన్నికతో బీజేపీ – జనసేన జైత్రయాత్ర మొదలవుతుంది. అది కనకదుర్గమ్మ దీవెనలతో అమరావతికి చేరుతుంది. అసెంబ్లీపైన మన జెండా రెపరెపలాడుతుంది. దీనిని నెరవేర్చేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో, శ్రీ నరేంద్ర మోదీ గారి ఆశీస్సులతో పోరాడదాము అన్నారు. ఖజానా ఖాళీ... ప్రభుత్వం సున్నా... ఇదీ ఏపీ ప్రభుత్వ దుస్థితి

## అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి : నర్సీపట్నం జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజా వీర సూర్య చంద్ర మరియు నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడుఅద్దేపల్లిగణేష్ఆధ్వర్యంలోనర్సీపట్నం టౌన్ కి వెళ్లే మార్గంలో పెద్ద బొడ్డేపల్లి వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి వద్ద నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా సూర్య చంద్ర మాట్లాడుతూ నర్సీపట్నానికి ముఖద్వారం అయినటువంటి ప్రధాన బ్రిడ్జి పనులు సకాలంలో పూర్తి చేయకుండా గత ప్రభుత్వం అలసత్వం వహిస్తే ప్రస్తుత ప్రభుత్వం అదిగో పూర్తి చేస్తాం ఇదిగో పూర్తి చేస్తాం అంటూ కాలయాపన ఎందుకు చేస్తున్నారు? అని అన్నారు. ఏజెన్సీకి ముఖద్వారమైన ప్రధాన పట్టణం మన నర్సీపట్నం నిరంతరం జనం రద్దీతో ఉండే రోడ్డుకి అనుసంధానం అటువంటి ఈ ప్రధాన బ్రిడ్జి పనులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారు? ప్రభుత్వాలు మారినంత మాత్రాన అసంపూర్తిగా ఉన్న పనులు ఈ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయదు ??? తక్షణమే స్పందించి స్థానిక శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ గారు సంబంధిత అధికారులకు బ్రిడ్జి పనులు పూర్తి అయ్యేలా ఒత్తిడి తీసుకుని వచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో రోడ్లు భవనాల శాఖ ప్రధాన కార్యాలయం ముందు జనసేన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు ఊడి చక్రవర్తి, p. నాగు, కొప్పాక కళ్యాణ్, గోపి, నివాస్ కుషి, సూరవరపు శ్రీను, అల్లు నరేష్, శ్రీకర్ పవర్, రామ శేఖర్, కొత్తకోట శేఖర్, B. మురళి, కర్రీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొత్తపల్లి పంచాయితిలో జనసేన జెండా ఆవిష్కరణ, 16 బెంచ్ లు ఏర్పాటు చేసిన జనసేన నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారు



ఎచ్చర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలం పెద్ద కొత్తపల్లి పంచాయితీ లో ఎచ్చెర్ల నియోగకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి. కాంతి శ్రీ గారు చేతులు మీదగా జనసేన పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది. అలానే పాదచారులు సేద తీరేందుకు ఏర్పాటు చేసిన 16 బెంచులను కాంతి శ్రీ గారు చేతులు మీదగా, మరియు పార్టీ అతీతంగా వచ్చిన గ్రామ సర్పంచ్ ఆరేళ్ళ కృష్ణ గారు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద కొత్తపల్లి సర్పంచ్ ఆరేళ్ళ కృష్ణ గారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసమే మే మా సంకల్పం అని చెప్పారు. కాంతి శ్రీ గారు మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గంలో ప్రతి పంచాయితీ గ్రామ అభివృద్ధి కి మా వంతు జనసేన సహాయం ఉంటుంది అని చెప్పడం జరిగింది. అలాగే పెద్దకొత్తపల్లి పంచాయితీ యూత్, జనసైనికులు, సర్పంచ్‌గారుఅందరూకలిసికరోనాకష్టకాలంలో కాంతి శ్రీ గారు చేసిన సేవలను ప్రశంసించారు. అలానే పార్టీలకు అతీతంగా గ్రామపెద్దలు, గ్రామసర్పంచ్,లావేరు మండలం జనసైనికులు మరియు గ్రామయువత కలిసి కాంతిశ్రీ గారిని సత్కరించడం జరిగింది. అలానే యువనాయకుడైన కాకర్ల బాబాజీ పని తీరుని కూడా అక్కడ ఉన్న పెద్దలు ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గం నాయకులు ఉదయ్, ఆమదాలవలస నియోజికవర్గ నాయకులు గురుప్రసాద్, పెద్దకొత్తపల్లి సెగ్మెంట్ జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి బార్నాల దుర్గ రావు, ప్రాతున. శ్రీను, రాజారావు, వెంకటేష్, నాయుడు, లక్ష్మినాయుడు, అప్పలకొండ, జయప్రకాశ్, సాయి, సురేష్, శివ, తిరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజోలు లో విద్యార్థులు చేస్తున్న పోరాటానికి జనసేన నాయకులు, వీరమహిళల మద్దతు




రాజోలు ( జనస్వరం ) : రాజోలులో 1966 సం నాటి సమయంలో పేద విద్యార్థులు చదువుకోవాలనే ఆశయంతో ఎంతో కష్టపడి కొంతమంది పెద్దలు భూమిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సమకూర్చారు. అటువంటి భూమిని ఈరోజు వైసీపీ ప్రభుత్వం తమ అక్రమ కట్టడాల కోసం వినియోగించుకోవడం చాలా బాధాకర విషయం. అధికారం చేతిలో ఉంది కదా అని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్రమ కట్టడాలను అడ్డుకుంటూ విద్యార్థులు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతు తెలిపారు. విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. రాజోలుప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎంపిడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా తరలివెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

జనసేన ప్రెస్ నోట్స్

## ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే ఫలితాలు వేరుగా ఉండేవి - శ్రీ నాదెండ్ల మనోహర్ గారు...

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి ఉంటే ఫలితాలు వేరే విధంగా ఉండేవని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. శ్రీ జగన్ రెడ్డి గారు అంత గొప్ప ముఖ్యమంత్రి అయితే ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. స్వయంగా ముఖ్యమంత్రే ఏకగ్రీవాలు చేయాలని పిలుపునిచ్చే పరిస్థితులు తలెత్తాయని ఆరోపించారు.



శ్రీ జగన్ రెడ్డి అంత గొప్ప ముఖ్యమంత్రి అయితే మంచి పరిపాలన చేయాలని కోరారు. కడప జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలో జనసేన పార్టీ గెలుచున్న మైసూరివారిపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీమతి కారుమంచి సంయుక్త అభినందన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు. అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... శ్రీ జగన్ రెడ్డి గారు ఎంత అద్భుతంగా పరిపాలన చేస్తున్నారంటే రోజుకి రూ.500 కోట్లు అప్పు చేసి మరీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. అంత అప్పు చేస్తున్నప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తిని సంతృప్తిపరచాలి కదా. ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలి కదా.. భరోసా కల్పించాలి కదా.. మీరు చేస్తున్న రోజుకి రూ. 500 కోట్ల అప్పుతో ఏం చేస్తున్నారు. ఎక్కడ చూసినా ఇసుక దోపిడి, సిమెంట్ ధరలు పెంచేశారు. గ్రామాల్లో, మద్యంలో కొత్త కొత్త బ్రాండ్లు తెచ్చి కనీవినీ ఎరుగని రీతిలో మద్యం వ్యాపారం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలు చెడగొడుతున్నారు. ఇక్కడ చూస్తే భవన నిర్మాణ కార్మికులు కూలి పనులు కూడా లేక రోడ్డునపడ్డారు. వారి కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు భారీ ర్యాలీ చేయాల్సిన పరిస్థితి తెచ్చారు. ఈ ప్రభుత్వం చేస్తున్న ఇసుక వ్యాపారం, మద్యం వ్యాపారం శ్రీ జగన్ రెడ్డి గారి కోసం, ఆయన కుటుంబం కోసమే తప్ప రాష్ట్ర ప్రజల కోసం కాదు.

మీ పాలన అద్భుతంగా ఉంటే 151 మంది ఎమ్మెల్యేలను పెట్టుకుని బడ్జెట్ సమావేశాలు ఎందుకు నిర్వహించలేకపోతున్నారు? ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. ముఖ్యమంత్రి గారు ఇంట్లో కూర్చుని అద్భుతంగా పరిపాలన చేస్తున్నా అనుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలు మాత్రం నలిగిపోతున్నారు. ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం మీద తీవ్రమైన కోపంలో ఉన్నారు. ప్రజల తరఫున గళం వినిపించడానికి జనసేన పార్టీ సిద్ధంగా ఉంది. జనసేన శ్రేణులు కొంచం ఓపిక పట్టాలి. మన ప్రయాణంలో కొన్ని కష్టాలు ఖచ్చితంగా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో మీరు కోరుకున్నట్టు జరగదు. అభిమానంతో మీరు చేసిన కృషితో పార్టీని బలోపేతం చేయాలి. రాబోయే రోజుల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించాలి. పార్టీ కోసం ప్రతి ఒక్కరు అండగా నిలబడాలి. ఒకరికొకరు అండగా నిలబడాలి అప్పుడే బలంగా పోరాటం చేయగలుగుతాం.

కడప జిల్లాలో మైసూరిపల్లి గ్రామం నుంచి మొదటి అడుగు వేశాం. ఇది చాలా బలమైన అడుగు వేశాం. రాబోయే రోజుల్లో మన పునాదులు ఖచ్చితంగా మరింత ఎదగడానికి ఉపయోగపడతాయి. నాయకులంతా కలసి ప్రతి మండలంలో పార్టీని బలోపేతం చేద్దాం. రాబోయే రోజుల్లో ప్రజలు మనల్ని ఆదరిస్తారు. రాష్ట్రంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి లాంటి నాయకుడు ఎవరూ లేరు. ప్రజలు తప్పకుండా మనల్ని ఆదరిస్తారు. ఈ రాష్ట్రంలో నిజాయతీగా ఇంటింటికీ వెళ్లి ఓట్లను అడగగలిగే హక్కు కేవలం జనసేన పార్టీకి మాత్రమే ఉంది. మిగతా పార్టీలన్నీ విఫలయత్నం చేస్తున్నాయి. అధికార పార్టీ ఏకంగా వాలంటీర్ వ్యవస్థతో బెదిరిస్తోంది. ఇళ్ల స్థలాలు తీసేస్తామంటున్నారు. పెన్షన్లు తీసేస్తామంటున్నారు. ఇవన్నీ దేని కోసం.

ఇప్పుడు తిరుపతి ఉప ఎన్నిక వచ్చింది. మూడో తేదీన శ్రీ పవన్ కళ్యాణ్ గారు తిరుపతి వస్తున్నారు. మన నాయకుడు పాల్గొనే అద్భుతమైన కార్యక్రమంలో ప్రతి జన సైనికుడు పాల్గొని విజయవంతం చేయాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు దేని కోసం ప్రయత్నం చేస్తున్నారు... మన ప్రస్థానంలో రాష్ట్రానికి ఏ విధమైన మేలు జరగబోతోంది... ఎటువంటి కార్యక్రమాలు తీసుకురాబోతున్నాం అనే విషయాలు అందరికీ తెలియాలి.


ప్రభుత్వం అనేది ప్రాంతాలు, కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి. కొంత మంది కోసం ప్రభుత్వం అన్నట్టు కాక అందరికోసం పని చేయాలి. కానీ ఈ రోజు పాలకులు ప్రజల్ని ఎందుకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా ఒక కులం గురించి మాట్లాడతారు. షాపులు తీసేస్తాం, లైసెన్సులు రద్దు చేస్తాం. మీ వ్యాపారాలు ఆపేస్తాం అంటూ భయపెడుతున్నారు. చివరికి డీఎస్పీ స్థాయి అధికారులను ఇంటికి పంపి పార్టీలో చేర్చుకుంటున్న పరిస్థితి. ఇలాంటి దౌర్జన్యాలు చేసే ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ స్థానం ఉంటుంది. మన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ పోటీ చేసే హక్కు కల్పించింది. ఈ విషయాన్ని ఈ ప్రభుత్వానికి అర్ధమయ్యేలా చెప్పండి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ పర్యటించినా గ్రామాల్లో జనసేన పార్టీ కోసం నిలబడింది యువత, మన జనసైనికులు, వీర మహిళలే. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు ఎక్కడా వెనుకాడకుండా ప్రభుత్వ దౌర్జన్యాలను ఎదరించి నిలబడ్డారు. ఈ క్షేత్ర స్థాయిలో నిజాయితీగా కష్టపడే వ్యక్తులు జనసేన పార్టీ కోసం నిలబడ్డారు. వారే మీ గ్రామంలో ప్రజలందరికీ అద్భుతమైన సేవలు అందిస్తారు. జనసేన పార్టీ సర్పంచ్ కీ ఇతర పార్టీల సర్పంచ్ లకు తేడా ఏంటి అనేది రాబోయే సంవత్సరాల్లో ఖచ్చితంగా చూపిస్తాం. భర్తను కోల్పోయిన పరిస్థితుల్లో కూడా శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు నిలబడి గెలిచిన సంయుక్త గారిని సన్మానించుకోవడం అనందకరం. త్వరలో ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు రాబోతున్నాయి. వాటిలో కూడా మనం ఘన విజయం సాధించాలి. ఒక పట్టుదలతో పని చేయాలి.. యువత ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలి. మీ భుజాలపైన పార్టీని మోస్తున్నామని భావించండి.

ఇక్కడ సాధించిన విజయం గొప్ప విజయం దీని గురించి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తెలుసు. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో శాసనసభ స్థానాన్ని గెలవాలని ఆకాంక్షిస్తున్నాం. ఇక్కడ సమస్య తెలుసుకుని మీకు భరోసా ఇవ్వడానికే వచ్చాం. మీకు పార్టీ అండగా ఉంటుంది. ఈ ప్రాంతంలో పర్యటన ఉంటే శ్రీ పవన్ కళ్యాణ్ గారిని తప్పకుండా మైసూరివారిపల్లికి తీసుకువస్తాం. పార్టీ పరంగా అండగా ఉంటాం. నివర్ తుపాను సమయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రైతాంగానికి భరోసా ఇచ్చారు. ఆ రోజే ఇక్కడికి రావాలనుకున్నా భారీ వర్షాల కారణంగా రాలేకపోయాం. జనసేన పార్టీ తరఫున తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికీ రూ. 30 వేలు ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశాం. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో శాసనసభ సమావేశాల్లో రైతాంగం కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. రైతాంగం లేకపోతే రాష్ట్రం లేదు. వారి కోసం బలంగా నిలబడే విధంగా కార్యక్రమం చేద్దాం" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పి.ఏ.సి. సభ్యులు డాక్టర్ పి.హరిప్రసాద్, శ్రీ మనుక్రాంత్ రెడ్డి, పార్టీ నేతలు డా.బి.వెంకట సుబ్బయ్య, శ్రీ ముకరం చాంద్, శ్రీ ఎస్.హసన్ బాషా, శ్రీ తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కిలిమంజారో అధిరోహించిన ఉమేష్ మరిన్ని రికార్డులు సాధించాలి - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

ఆఫ్రికాలో అత్యంత ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని ఆధిరోహించిన శ్రీ ఆచంట ఉమేష్ యువతకుస్ఫూర్తిగానిలిచారనిజనసేనఅధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభినందించారు. కిలిమంజారో శిఖరాగ్రం అయిన ఉహూరు పీక్ లో జాతీయ జెండాను ఎగురవేసినందుకు చాలా ఆనందం కలిగిందని తెలిపారు.




'ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని' అనే కవి వాక్కులను శ్రీ ఉమేష్ నిజం చేశారని కొనియాడారు. ఇటీవల కిలిమంజారో పర్వతాన్ని ఆధిరోహించిన శ్రీ ఉమేష్ హైదరాబాద్ లో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీ ఉమేష్ ను శాలువతో సత్కరించారు. పర్వతారోహణ కోసం తీసుకున్న శిక్షణ, కిలిమంజారో దగ్గరి వాతావరణ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాజమండ్రికి చెందిన శ్రీ ఉమేష్ టేబుల్ టెన్నిస్ క్రీడలో అంతర్జాతీయ క్రీడాకారుడు. పర్వతారోహణలో ప్రత్యేక శిక్షణ పొందారు. ఈ నెల 20న మౌంట్ కిలిమంజారో పర్వతాన్ని ఆధిరోపించాడని తెలిసి సంతోషించాను. పర్వత శిఖరాగ్రానికి చేరుకోవడానికి దాదాపు ఆరు రోజులు పడుతుంది. ఈ ప్రయాణం అత్యంత కష్టమైనది... దుర్లభమైనది.. సాహసోపేతమైనది. అనేక అడ్డంకులు అధిగమించి శ్రీ ఉమేష్ కిలిమంజారో శిఖరాగ్రమైన ఉహూరు పీక్ కు చేరుకోవడం అద్భుతం. పర్వతారోహణ అనేది అత్యంత కష్టమైనది. వాతావరణంలోని మార్పులను తట్టుకొని పర్వతాన్ని ఆధిరోహించాలి. ఈ సమయంలో మనం ఎదుర్కొన్న ఒడిదుడుకులను తట్టుకొని ముందుకు వెళ్లడం మన మీద మనం సాధించే విజయం. శ్రీ ఉమేష్ భవిష్యత్తుల్లో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. త్వరలోనే మౌంట్ ఎవరెస్టును కూడా ఆధిరోహించి, తెలుగువారందరికీ ఆనందం కలిగించాలని కోరుకుంటున్నాను" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్య బొలిశెట్టి,కోశాధికారిశ్రీ.ఎ.వి.రత్నంపాల్గొన్నారు.

జనసైనిక్ పంచ్

TylerDurden_ ( జనసైనికుడు )

» ఇక జైలుకెళ్లెడి ఆఖరి నిమిషం వరకూ తన పంతం, జనులందరి బతుకులు సర్వం నాకించడమే కర్తవ్యం, అడ్డంగా దోచుకుతింటూ దొంగోడు, అప్పులతో ముంచేసి బతకనీడు... మన సొమ్ములతో సొకులు పడే రంగులోడు... మొత్తంగా మందిని బలిచేసి పోతాడు...

## KU విద్యార్థి సునీల్ నాయక్ ఈరోజు మరణించడం బాధాకరం

ఉద్యోగ నోటిఫికేషన్లు రావట్లేదు అని పోయిన వారం ఆత్మహత్య ప్రయత్నం చేసిన బోడె సునీల్ నాయక్ ఈ రోజు మరణించడం జరిగింది.ఈ ఘటన మీద నిరసన తెలపడానికి గాంధీ హాస్పిటల్ కి వెళ్లిన జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు రావట్లేదనే బాధతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన KU విద్యార్థి సునీల్ నాయక్ ఈరోజు మరణించడం బాధాకరం, అతని మృతికి ప్రభుత్వ వైఫల్యమే కారణం, తక్షణమే సునీల్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. KU విద్యార్థి సునీల్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని నేమూరి శంకర్ గౌడ్ గారు తెలిపారు.

( మిగతా న్యూస్ వెబ్సైట్ లో చదవగలరు )

## మృతుల కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలి : జనసేన నాయకులు త్యాడ రామకృష్ణ




విజయనగరం ( జనస్వరం ) : విజయనగరం సమీపంలో సుంకరి పేట వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న ప్రమాద ఘటన తెలిసి జనసేన పార్టీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యింది. వెంటనే క్షతగాత్రులను పరామర్శించేందుకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణ(బాలు) స్థానిక ప్రభుత్వ మహారాజ ఆసుపత్రికి వెళ్ళారు. వారితో పాటుగా నాయకులు లోపింటి కళ్యాణ్, బూర్లె వాసు కూడా ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు ప్రాథమికంగా తెలిసిన వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు జనసేన పార్టీ తరుపున అశ్రునివాలి తెలియజేసారు. మృతుల కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఇటీవలే విశాఖలో ఒక గ్యాస్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన ఒక్కో వ్యక్తికీ కోటి రూపాయల పరిహారాన్ని ఇచ్చిన ప్రభుత్వం...దాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఘటనలో చనిపోయిన ఒక్కో వ్యక్తికి 50 లక్షల ప్రాణ నష్టపరిహారం ఇవ్వాలని, అలాగే శాశ్వత అంగవైకల్యానికి గురైన వారికి 25 లక్షల పరిహారాన్ని గాయపడిన వాళ్లకు వైద్య ఖర్చుల మేరకు 3 లక్షల నష్టపరిహారాన్ని వారికి అందించాలని జనసేన పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తుంది. ఈపరిహారాన్నివెంటనేబాధిత కుటుంబాలకు అందజేసి వారిని ఆదుకోవాలని జనసేన ప్రభుత్వాన్ని అర్థిస్తుందని అన్నారు.

## పేదలకు అండగా జనసేనపార్టీ : జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్ రావు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలోని ఆమదాలవలస మండలం నిమ్మతొర్లువాడ పంచాయతీలో పేదలకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను జనసేన నియోజకవర్గ అభ్యర్థి పేడాడ రామ్మోహనరావు సందర్శించారు. ప్రభుత్వం నదీ గర్భంలో ఇళ్ల స్థలాలను కేటాయించటంతో లబ్ధిదారులు రామ్మోహనరావుతో మొర పెట్టుకోవడం జరిగింది. ఏటి దిబ్బపై మంజూరు చేసిన స్థలాన్ని సందర్శించిన రామ్మోహనరావు లబ్ధిదారులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులతో ఈ వ్యవహారం పై పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్య పరిష్కరించేవరకు లబ్ధిదారుల తరఫున పోరాడతానని రామ్మోహనరావు భరోసా ఇచ్చారు. త్వరలోనే అధికారులను కలిసి సమస్యకు పరిష్కారం అందేలా చేస్తానని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పై నాయకుల దృష్టికి తీసుకెళ్తామని శ్రీ పేడాడ రామ్మోహన్ గారు అన్నారు.

## ఉపాధి వేతనాలు తక్షణమే చెల్లించాలి : జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు



విజయనగరం ( జనస్వరం ) : ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పనులు చేస్తున్న కూలీలకు ఉపాధి కూలీ వేతనం చెల్లించాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు వబ్బిన సన్యాసినాయుడు బుధవారం డిమాండ్ చేశారు. మండలంలోని తిమిడి గ్రామంలో గత 15 రోజుల కిందట ఉపాధి కూలి రోజుకు 30 రూపాయలు వస్తుందని జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూలీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కూలీల వేతనం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఏ పీ ఓ హామీ ఇచ్చారని, కానీ ఎంత పెరిగింది అన్నది తెలియలేదని నేటికీ ఆ డబ్బులు కూలీల ఖాతాలో జమ కాలేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అదేవిధంగా చెరువుల వద్ద కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశామన్నారు. సమస్యలు తీర్చకపోతే జనసేన పార్టీ తరుపున మా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## గడప గడపకు జనసేన కార్యక్రమంలో పాల్గొన్న పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు



పిఠాపురం ( జనస్వరం ) : పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు పిఠాపురం మండలం ZPTC అభ్యర్థి అయిన పూట ఆదివిష్ణు (నాని బాబు) 37వ రోజులుగా గడప గడపకు జనాసేన పార్టీ సిద్ధాంతాలు తెలియపరుస్తున్నారు. ప్రతీ గ్రామములో జనసేన తరపున నిలబడ్డ MPTC అభ్యర్థులను కలుపుకుంటూ.... నాయకులను జనసైనికులను, వీర మహిళలను కలుపుకుని జనసేన పార్టీ సింబల్ “గాజు గ్లాస్” ను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రచారం చేస్తున్నారు. జనసేన పార్టీకి ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని రాబోయే ఎలక్షన్ లో జనసేన జెండా ఎగరవేస్తామని జెడ్పిటిసి ఎంపీటీసీ లను విజయం సాధించి మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి బహుమతిగా అందిస్తామని అన్నారు. పవన్ కళ్యాణ్ గారిని సీఎంగా చూడటమే మా లక్ష్యమని మాకినీడి శేషు కుమారిగారు అన్నారు. ఈ కార్యక్రమంలో భారీగా జనసైనికులు పాల్గొన్నారు.

## తిరుపతి ఉప ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించడానికి ఛాయ శక్తుల్లా కృషి చేస్తాం : జనసేన నాయకులు



తిరుపతి ( జనస్వరం ) : తిరుపతి ఉప ఎన్నికల నేపథ్యంలో తిరుపతిలో జరిగిన బిజెపి జనసేన సమన్వయ కమిటి సమావేశం లో జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు చెన్నారెడ్డి మనుక్రాంత్ గారు మాట్లాడుతూ మందు బిర్యానిలకు ఆశ పడకుండా ఎంతటి ఇబ్బందులనైనా ఎదుర్కొని నిలబడే సైనికులతో మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ ఉప ఎన్నికలలో జనసేన బలపరచిన బిజెపి అభ్యర్థి రత్నప్రభ గారిని గెలుపుకు తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఎంతో ఆలోచించి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న తీసుకున్న నిర్ణయంను బలపరుస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన PAC మెంబర్ నాదెండ్ల మనోహర్ గారు, బిజెపి MP అభ్యర్థి రత్నప్రభ గారు, అధ్యక్షులు సోము వీర్రాజు గారు, సునీల్ దియేదర్ గారు, MLC మాదవ్ గారు, నారాయణగారు, మధుకర్ గారు, తిరుపతి ఉపఎన్నికల కమిటీ సభ్యులు హరిప్రసాద్ గారు, కిరణ్ రాయల్ గారు, వినుత గారు, బోనుబోయిన ప్రసాద్ గారు, చంద్రశేఖర్ గారు, వెంకటేశ్వర్లు గారు, ప్రవీణ్ గారు, సుజయ్ గారు, కొట్టే వెంకటేశ్వర్లు గారు, గునుకుల కిషోర్ గారు తదితరులు పాల్గొన్నారు.


ఇపుడు జనస్వరం న్యూస్ ఆండ్రాయిడ్ ఆప్ ప్లే స్టోర్ నందు లభించును. మీరు సెర్చ్ లో “ janaswaram news ” అని టైప్ చేస్తే మీకు అక్కడ కనిపిస్తుంది. డౌన్లోడ్ చేసుకొని నిరంతరాయంగా వార్తా సమాచారాన్ని చదవండి.

జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl